


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

సోమవారం | 09 | డిసెంబర్ | 2024 పేజీలు 8


# పోరాటాలే అమరులకు సరైన నివాళి



- -పోటు ప్రసాద్ ఆశయసాధనకు పునరంకితమవుదాం
- -మోడీ పాలనలో ప్రభుత్వ రంగం నిర్వీర్యం
- -అంబానీ, అదానీలకు దేశ సంపదను కట్టబెట్టే యత్నం
- -పోటు ప్రసాద్ సంస్మరణ సభలో అమర్‌జిత్ కౌర్



**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రజా ఉద్యమాలలో పని చేస్తూ బహుముఖ పోరాటాలకు నేతృత్వం వహించి అమరులైన వారికి ప్రజా పోరాటాల కొన సాగింపే సరైన నివాళి అని ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి, సిపిఐ జాతీయ కార్యదర్శి అమ ర్‌జిత్ కౌర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి కార్మిక నాయకునిగా, కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యద ర్శిగా పనిచేసిన పోటు ప్రసాద్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని ఆమె పిలుపునిచ్చారు. గత నెల 27న మరణించిన సిపిఐ ఖమ్మంజిల్లా కార్య దర్శి పోటు ప్రసాద్ సంస్మరణ సభ ఖమ్మంలోని పాత మమత మెడికల్ కళాశాలలోని పువ్వాడ ఆడి టోరియంలో జరిగింది. సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో అమ ర్‌జిత్ కౌర్ మాట్లాడుతూ పోటు ప్రసాద్ కుటుం బం మూడు తరాల నుంచి కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ వచ్చారని మూడో తరం వారైనా పోటు ప్రసాద్ విద్యార్థి ఉద్యమంలోనూ, కార్మిక ఉద్యమం లోనూ ఎంతో నిబద్ధతతో పని చేశారని సిపిఐ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ శ్రేణులను ప్రజా పోరాటాలకు సన్నద్ధం చేసేవారని కౌర్ తెలిపారు. పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తు న్నారని ఈ దశలో ప్రజా పోరాటాల ఉధృతి అవస రమని ఈ సమయంలో ప్రసాద్ మరణం యావత్ ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. మోడీ పాల నలో ఆదాయ వ్యయాల మధ్య వ్యత్యాసం పెరిగి వేతన జీవులు ఎగువ, దిగువ, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలి పారు. దేశ సంపద ఒక శాతం మంది వద్ద పోగుప డుతుందని 90 శాతం మంది ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారన్నారు. దేశ జనా భాలో యువకుల శాతం

మిగతా 2లో..

# అధ్యక్షా...

## నేటి నుంచి శాసనసభ సమావేశాలు




**ప్రజాపక్షం/ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ శీతా కాల సమావేశాలు సోమవారం నుంచి జరగనున్నాయి. కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా జరిగే ఈ పాలనకు సంబంధించి శాసన సభలో విస్తృత చర్చ సాగే అవకాశం ఉంది. అన్నింటికి మించి రుణమాఫీపై విస్తృత చర్చ జరిగే అవకాశం ఉంది. రెండు లక్షల రుణాలను మాఫీ చేస్తామన్న ప్రభుత్వం ఆ పని పూర్తి చేయలేదన్న వాదన బలంగా జరుగుతుంది. ఏడాది పాలనలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అమ లుకు పూనుకోవాలని విపక్ష శాసన సభ్యులు ప్రశ్నించే అవకాశం ఉంది. ఖమ్మంజిల్లాకు సంబంధించి సీతారామ ప్రాజెక్టు నిర్మాణం ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. సిపిఐ శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రైతాంగ సమస్యలతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శాసనసభ వేదికగా ప్రశ్నించను న్నట్లు ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ, రైతుబంధు తదితర విషయాలలో ప్రభుత్వానికి స్పష్టత లేదని కూనం నేని తెలిపారు. కొత్తగూడెం నియోజక వర్గ సమస్యలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు సమస్యలను శాసనసభ వేదికగా ప్రస్తావించనున్నట్లు కూనంనేని తెలిపారు.

# ప్రశ్నించే గొంతుక మూగబోయింది

## ప్రసాద్ సంస్మరణ సభలో మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి







**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రజల పక్షాన రాజ్యాంగ బద్దమైన హక్కుల కోసం ప్రశ్నిస్తూ పోరాడే పోటు ప్రసాద్ మర ణంతో ప్రశ్నించే గొంతుక మూగబోయిందని తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని పువ్వాడ ఆడిటోరియంలో జరి గిన పోటు ప్రసాద్ సంస్మరణ సభలో శ్రీనివాసరెడ్డి మాట్లా డుతూ ప్రసాద్ మరణం ఓ షాక్ అని ఊహించని ఈ పరి ణామం నుంచి కోలుకోవడం పార్టీ శ్రేణులకే కాదు ఆయన సన్నిహితులకు ఇబ్బందికర మేనన్నారు. ప్రసాద్ అనారోగ్యానికి

మిగతా 2లో..

# పోరాటాలే అమరులకు సరైన నివాళి

(మొదటిపేజీ తరువాయి)

పెరుగుతూ యువ భారత్‌గా మారుతుందని అదే సమయంలో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అమర్‌జిత్ తెలిపారు. యువశక్తి నిర్వీర్యం అవుతుందని ప్రభుత్వ రంగంలోని నియామకాలు లేవని ప్రభుత్వ రంగాన్ని మోడీ సర్కార్ నిర్వీర్యం చేస్తూ అంబానీ, అదానీలకు కట్ట బెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. దేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో 25 శాతం మంది రోజు వారి కూలీలేనని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం పెరుగుతుండడంతో దేశ వ్యాప్తంగా పలు పోరాటాలు మొదలవుతున్నాయన్నారు. సాంకేతిక విద్యతో పాటు వివిధ కోర్సుల్లో పిజిలు సాధించి ఉపాధి కోసం డిగ్రీలు చేతపట్టుకుని తిరుగుతున్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని సైతం మోడీ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని మూడు నూతన సాగు చట్టాలను తీసుకువచ్చి రైతులను ఇబ్బందులు పెట్టారన్నారు. సుదీర్ఘ కాలం దేశ రాజధాని సరిహద్దుల్లో మిలిటెంట్ పోరాటం తర్వాత వెనక్కి తగ్గిన మళ్లీ దొడ్డిదారిన అమలు చేసేందుకు మోడీ పూనుకుంటున్నారని కౌర్ ఆరోపించారు. అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను సైతం కేంద్ర ప్రభుత్వం హరించివేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలను పాలకులు మోసం చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కుల కోసం పోరాడుతున్న క్రమంలో ప్రసాద్ లాంటి పోరాట యోధుడు మరణించడం దురదృష్టకర పరిణామమన్నారు. విద్యారంగాన్ని కాషాయికరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని కౌర్ పిలుపునిచ్చారు. 44 సంవత్సరాల క్రితం ఖమ్మం వచ్చానని మళ్లీ ఇటువంటి విషాద సమయంలో రావడం అత్యంత బాధాకరంగా ఉందన్నారు.

**ప్రసాద్‌కు నివాళిగా శత వసంత ముగింపు సభ : కూనంనేని**

తుదిశ్వాస వరకు నిబద్ధత, నిస్వార్థంతో కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధికి కృషి చేసిన పోటు ప్రసాద్‌కు నివాళిగా సిపిఐ శత వసంతాల జాతీయ స్థాయి ముగింపు సభ ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తామని ఆయన అన్నారు. పోటు ప్రసాద్ సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన కుటుంబం నుంచి వచ్చిన పోటు ప్రసాద్ పార్టీ భావజాల వ్యాప్తిలో ముందు వరుసలో నిలిచారన్నారు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో పోటు ప్రసాద్ కృషి ఎనలేనిదన్నారు. త్యాగాన్ని సంపదగా మార్చుకున్న కుటుంబం వారిదని త్యాగాలకు, పోరాటాలకు ప్రతీకగా పోటు కుటుంబం మారిందని ఆ కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్న కమ్యూనిస్టులమని గర్వంగా చెప్పుకుంటారని కూనంనేని తెలిపారు. గంగినేని వెంకటేశ్వరరావు రచించిన ఎర్ర జెండాల పుస్తకంలోనూ, సుందరయ్య రచించిన ఆదర్శ కుటుంబాల పుస్తకంలోనూ పోటు ఎర్రమ్మ కుటుంబానికి సముచిత స్థానం ఇవ్వడం గర్వంగా ఉందని ఈ సందర్భగా సాంబశివరావు తెలిపారు. పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని కమ్యూనిస్టు భావజాలం సమస్యలు ఉన్నంత కాలం వ్యాప్తి చెందుతుంది తప్ప ఆగిపోదన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మావోయిస్టులను తుద ముట్టిస్తామని చెప్పడం అవివేకమేనని అది సాధ్యం కాదన్నారు. ప్రసాద్ మరణంతో ఓ విప్లవ గొంతుక మూగబోయిందని ప్రసాద్ స్ఫూర్తితో భవిష్యత్ కార్యాచరణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకటరెడ్డి, కొండబాల కోటేశ్వరరావు, గుమ్మడి నర్సయ్య, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఆంధ్ర ప్రదేశ్ సిపిఐ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, వనజ, కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తుమ్మల యుగంధర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్య పద్మ, బాగం హేమంతరావు, ఎన్డి నేత ఆవునూరి మధు, ఐఏఎల్ నాయకులు పోట్ల మాధవరావు, జర్నలిస్టు సంఘాల నాయకులు కె.రాంనారాయణ, ఎ. ఆదినారాయణ తదితరులు ప్రసంగించగా, సిపిఐ నాయకులు పాకాలపాటి వెంకటేశ్వరరావు, గిడ్డంగుల కార్పోరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, జడ్పి మాజీ చైర్మన్ లింగాల కమలరాజు, సిపిఐ నాయకులు ఎస్‌కె సాబీర్‌పాషా, మహ్మద్ మౌలానా, బి. అయోధ్య, ప్రసాద్ కుమారుడు రాజా సాత్విక్, సతీమణి పోటు నిర్మల, తల్లి సక్కుబాయి, సోదరి పోటు కళావతి, పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, కార్పొరేటర్ బిజి క్లెమెంట్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు ఆలోచింపజేశాయి.



# ప్రశ్నించే గొంతుక మూగబోయింది

(మొదటిపేజీ తరువాయి)

గుర్రై మరణానికి దగ్గరగా ఉన్న దాఖలాలు లేవని అయినా ఆకస్మిక మరణం పొందడం బాధాకరమన్నా రు. హక్కుల కోసం ప్రజల పక్షాన నిరంతరం పోరాడే ప్రసాద్ లాంటి వారిని కోల్పోవడం యావత్ సమాజానికి తీరని లోటన్నారు. హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నినదిస్తూ, వివరిస్తూ రాజ్యాంగ హక్కుల అమలుకు పోరాటాలు సాగించే వ్యక్తులను కోల్పోవడం ఈ వ్యవస్థకు చాలా నష్టమన్నారు. పోటు ప్రసాద్ మితభాషి అని ఇలా ఉండేవారిలో సామాజిక పరమైన సంఘర్షణ ఉంటుందన్నారు. ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి పోరాటాలు సాగిస్తున్న వ్యక్తులు మరణించడం అట్టడుగు వర్గాల ప్రజలకు తీరని నష్టమన్నారు.

**తుదిశ్వాస వరకు పోరాడిన ప్రసాద్ : పువ్వాడ**



పోటు ప్రసాద్ తుద్విశ్వాస వరకు ప్రజల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం పోరాడారని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. ప్రసాద్ సంస్మరణ సభలో మాట్లాడుతూ విద్యాభ్యాసం కోసం ఖమ్మం వచ్చిన ప్రసాద్ విద్యార్థి ఉద్యమ నేతగా ఎదిగారని కమ్యూనిస్టు వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని పలు సమస్యల పరిష్కారం కోసం జరిగిన పోరాటంలో ముందు భాగంలో నిలిచారన్నారు. పోటు ప్రసాద్ కుటుంబం యావత్ పార్టీకి అంకితమై పనిచేసిందని సమాజ మార్పు కోసం ఆ కుటుంబం చేసిన త్యాగం వెలకట్ట లేనిదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కడ వరకు ప్రయత్నించడమే అత్యుత్తమ కమ్యూనిస్టు లక్షణమని ఆ ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ ఉండాలని పువ్వాడ సూచించారు.

**జిల్లా శాఖను ఆదర్శంగా నిలిపారు : పల్లా వెంకట రెడ్డి**

కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల వేళ ఖమ్మం జిల్లా సమితిని రాష్ట్రంలోనే మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా నిలిపిన ప్రసాద్ మహోన్నతుడని నవచేతన విజ్ఞాన సమితి అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకటరెడ్డి తెలిపారు. పోరాటాల పురిటిగడ్డ ఉమ్మడి నల్గొండ జిల్లాలో జన్మించిన పోటు ప్రసాద్ ఏఐఎస్‌ఎఫ్ నిర్మాణంలో కీలక భూమిక పోషించారన్నారు. పోటు ప్రసాద్ కుటుంబానికి ఎనలేని చరిత్ర ఉందని ఆ కుటుంబ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న ప్రసాద్ సిద్దాంతాన్ని ఆచరణలో చూపిన వ్యక్తిగా చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆదర్శవంతమైన విప్లవకారున్ని పార్టీ కోల్పోయిందన్నారు.

**ఆదర్శవంతమైన కమ్యూనిస్టు ప్రసాద్ : ముప్పాళ్ల**

ఆదర్శవంతమైన కమ్యూనిస్టులలో పోటు ప్రసాద్ ఒకరని ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు ఇచ్చే నివాళి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. ప్రసాద్‌లో లౌక్యం ఉందని అదే సమయంలో బాధ్యతల విషయం లో రాజీపడేవాడు కాదన్నారు. ఈ సభలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్, ఎ. వనజ, బాగం హేమంతరావు, పశ్య పద్మ, ఎస్‌కె సాబీర్‌పాషా, మహ్మద్ మౌలానా, గుమ్మడి నర్సయ్య, ఆవునూరి మధు, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తుమ్మల యుగంధర్, పోతినేని సుదర్శన్, పోట్ల మాధవరావు తదితరులు ప్రసంగించారు. ఈ సభకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.

# సంస్మరణకు తరలి వచ్చిన జనం

**పోటు ప్రసాద్‌కు ఘన నివాళి**






**ప్రజాపక్షం/ఖమ్మం** : నిస్వార్థ కమ్యూనిస్టు, విప్లవ స్వాప్నికుడు ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు పార్టీ రథ సారథి పోటు ప్రసాద్ సంస్మరణకు ఖమ్మంజిల్లా నలు మూలల నుంచి కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కమ్యూనిస్టు పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ప్రసాద్ హితులు, సన్నిహితులు తరలివచ్చారు. ఆదివారం ఖమ్మంలోని పువ్వాడ ఆడిటోరియంలో జరిగిన సంస్మరణ సభకు జనం భారీగా తరలి వచ్చారు. పోటు ప్రసాద్ చిత్ర పటానికి నివాళులర్పిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. పార్టీ నాయకులతో కలిసి పోటు ప్రసాద్‌తో తమకున్న అనుబంధాన్ని ఒకరికొకరు పంచుకున్నారు. పోటు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేస్తూ చెమర్చని కళ్లు లేవంటే అతిశయోక్తి కాదు. విద్యార్థి దశ నుంచి అనేక దశాబ్దాల పాటు తమ అనుబంధాన్ని కొనసాగించిన అనేక మంది ప్రసాద్ సంస్మరణ సభకు హాజరై ఉద్యమ ఘట్టాలను నెమరువేసుకున్నారు. కొందరు మిత్రులు పిజి కాలేజీ సాధనోద్యమాన్ని గుర్తు చేసుకుంటే అమర్‌జిత్ కౌర్ లాంటి వ్యక్తులు ప్రసాద్ ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఉన్నప్పుడు నిర్వహించిన ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర మహాసభలను గుర్తు తెచ్చుకున్నారు. విద్యుత్ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం, ఆర్టిసి ఉద్యమం ఇలా ఒక్కొక్కరు ఒక్కో పోరాట ఘట్టాన్ని తెలియజేస్తూ సంస్మరణ సభలో మాట్లాడుకోవడం కనిపించింది. ముఖ్యంగా పోటు ప్రసాద్ కుటుంబానికి బాసటగా నిలుస్తామని కార్యకర్తలతో పాటు పార్టీ నాయకులు పోటు ప్రసాద్ సహచరులు తెలపడం అభినందించదగిన విషయం. పోటు ప్రసాద్ స్వగ్రామం వెలిదండ రంగాపురం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు కదిలి వచ్చారు. కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. పోటు ప్రసాద్ సహచరులతో ఎప్పుడు ఓ మాట అంటుండే వారు పుట్టుకే కాదు చావు చరిత్ర కావాలని అనేవారు. యాధృచ్ఛికమో లేక ఆయన వాంచితమో కానీ ప్రసాద్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా ఆయన పనితీరు కొలబద్దగా నిలిస్తే ఆయన మరణం చరిత్రలో మిగిలిపోయింది.

## గరికపాటి సోదరులను పరామర్శించిన కూనంనేని

**ప్రజాపక్షం/ఖమ్మం** : కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గరికపాటి సోదరులు గరికపాటి వెంకట్రావు, గరికపాటి ఆంజేయప్రసాద్‌లను పరామర్శించారు. ఇటీవల గరికపాటి రాఘవయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. ఆదివారం ఆయన దశ దిన కర్మ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, శ్రీసిటీ సిఈవో గరికపాటి విజయ్ తదితరులున్నారు.



# పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన

**-త్వరలో పోరాట కార్యాచరణ**
**-పెన్షనర్ల సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రబాబు**






**ప్రజాపక్షం/ఖమ్మం :** అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన బాట పట్టక తప్పదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అర్విణి రాజేంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యల పరిష్కారం పట్ల నాన్చివేత ధోరణిని అవలంభిస్తుందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల సదస్సు ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో రాజేంద్రబాబు మాట్లాడుతూ పెన్షనర్లకు సంబంధించి నాలుగు విడతల డిఏ పెండింగ్‌లో ఉందని సత్వరం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాలకులు నగదు రహిత వైద్యం గురించి పదే పదే చెబుతున్నప్పటికీ అమలు కావడం లేదని, వృద్ధాప్యంలో అనారోగ్య పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో నగదు రహిత వైద్యం అందక పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాజేంద్రబాబు తెలిపారు. తక్షణం పెన్షనర్లకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందేవిధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఇటీవల కాలంలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు అందాల్సిన పెన్షనర్ల బెన్‌ఫిట్స్‌ను అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని మార్చిలో పదవి విరమణ పొందిన వారికి సైతం ఇప్పటి వరకు బెన్‌ఫిట్స్‌ను ప్రభుత్వం అందించడం లేదని పదవి విరమణ పొందిన వెంటనే ఆర్థిక ఇతర విషయాలను అమలయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. పిఆర్‌సి అమలులో సైతం జాప్యం జరుగుతుందని ప్రస్తుత ముఖ్యమంత్రి పిఆర్‌సిపై ఇచ్చిన హామీని నిలబెట్టుకునేవిధంగా సత్వరం ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. పై డిమాండ్ల సాధనకు తెలంగాణ రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో త్వరలో ఆందోళనబాట పడతామని ఇందుకు తగిన కార్యాచరణ రూపొందించుకున్నట్లు రాజేంద్రబాబు తెలిపారు. ఇతర సంఘాలను కలుపుకుని జేఏసిగా ఏర్పడడం జరిగిందని ఉమ్మడి ఎజెండాతో జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పోరాడుతుందన్నారు. ఈ సదస్సులో పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవి నర్సింగరావు, సీనియర్ ఉపాధ్యక్షులు వి. రాంమనోహర్, దేశ్‌పాండే, వి. మనోహర్‌రాజు, నాగిరెడ్డి తదితరులు ప్రసంగించగా కొల్లికొండ శరత్‌బాబు సభకు స్వాగతం పలికిన ఈ సమావేశంలో కె. సుధీర్‌బాబు, యాదయ్య, అంజయ్య, సూర్యనారాయణ, ఆళ్ల రామారావు, నర్సయ్య, కె. కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు,రవికుమార్, భాస్కరాచారి, శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు. సదస్సుకు ముందు మహాత్మగాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# నిరుపేద విద్యార్థినికి పిఎస్ఆర్ ట్రస్టు చేయూత




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** నిరుపేద విద్యార్థినికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక చేయూతనందించారు. ఖమ్మం నగరానికి చెందిన బిఈడి సెకండ్ ఇయర్ చదువుతున్న నిరుపేద విద్యార్థిని అశ్వనికి పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు తరుపున రూ. 20వేలు ఆర్థిక సాయం అందించారు. ఆదివారం ఖమ్మంజిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన పెన్షనర్స్ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ. రాజేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి ఎంవి నర్సింగరావు చేతుల మీదుగా రూ. 20వేల చెక్కును, జ్ఞాపికను విద్యార్థిని అశ్వనికి ట్రస్టు ఛైర్మన్ పరిశ పుల్లయ్య అందజేశారు. క్రమశిక్షణ, సమయపాలనతో మంచిగా చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్‌దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ మనోహర్, కె. సుధీర్‌బాబు, కన్నెకంటి కృష్ణమూర్తి, దేశ్‌పాండే, రాయల రవికుమార్, విద్యార్థిని తల్లి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండప స్లాబుకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వి.వెంకటాయపాలెం గ్రామంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానం నందు ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండప స్లాబుకు శంకుస్థాపన చేశారు. ఆదివారం ఆలయంలో కళ్యాణ మండప స్లాబుకు గ్రామానికి చెందిన కుతుంబాక జనార్ధన్ రావు జ్ఞాపకార్థం వారి సతీమణి నాగమణి, కుమారుడు కుతుంబాక రాంప్రసాద్, కోడలు మధులత ఆర్థిక సాయం అందించారు. వారి ఆధ్వర్యంలో స్లాబు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజల విశ్వాసం కోల్పోతుంది..

**- మాజీ ఎంఎల్ఎ గుమ్మడి నర్సయ్య**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల కాంగ్రెస్ ప్రజల విశ్వాసం కోల్పోతుందని మాజీ ఎంఎల్ఎ గుమ్మడి నర్సయ్య తెలిపారు. ఆదివారం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎంఎల్ఎ గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజలకు చేసింది చాలా తక్కువ అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ పట్ల విశ్వాసం కోల్పోతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటిస్తున్నటు వంటి ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. రెండు లక్షలు దాటిన రైతులకు కూడా వెంటనే రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అరకొరగా రుణమాఫీ చేసి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు విఫలమైతే రాష్ట్రం బిజెపి చేతుల్లోకి పోయే ప్రమాదం ఉందని ఈ ప్రమాదాన్ని గుర్తించి ఎర్ర జెండాలు ఏకమై ప్రజల తరుపున పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, మండల కార్యదర్శి కేలోత్ లక్ష్మ ణ్, నాయకులు షేక్ మదార్‌సాహెబ్, లింగనబోయిన నాగేశ్వరరావు, ఆడెపు సంగయ్య, సూదగాని ముత్తిలింగం, కవిత, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైరా పోలీస్‌స్టేషన్‌కు ముగ్గురు కానిస్టేబుల్ కేటాయింపు

**-చాలా రోజుల తర్వాత వైరా పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్**



**ప్రజాపక్షం/వైరా:** వైరా పోలీస్‌స్టేషన్‌కు ఎన్నో రోజులుగా వేధిస్తున్న సిబ్బంది కొరత కొంతవరకు భర్తీ అయింది. నూతనంగా వచ్చిన కానిస్టేబుల్‌లో ముగ్గురును వైరా పోలీస్‌స్టేషన్‌కు కేటాయించారు. ఎన్నో రోజుల నుంచి వైరా పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్ లేక ఎన్న ఇబ్బందులు ఎదుర్కొన్న పోలీస్ సిబ్బందికి మహిళా కానిస్టేబుల్ వైరా పోలీస్‌స్టేషన్ కేటాయించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రఘునాథపాలెం మండలం వెంకటాయపాలెంకు చెందిన తేజావత్ జ్యోతిర్మయి, మంచుకొండకు చెందిన కె.వివేక్, తిరుమలాయపాలెం మండలానికి చెందిన మోహనచారిన వైరా పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరారు.

# విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్లు పూర్తి

**డిఈవో సోమశేఖర శర్మ**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన నేటి నుంచి రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఈ. సోమశేఖర శర్మ తెలిపారు. ఆదివారం విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్లను డిఈవో సోమశేఖర శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం 9, 10 తేదీల్లో ఖమ్మం నగరంలోని బల్లేపల్లిలో గల ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో డా॥ విక్రమ్ సారబాయ్ ప్రాంగణంలో జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి ప్రదర్శనలో ఇన్‌స్పైర్‌కు సంబంధించి 119 ఎగ్జిబిట్లు, విజ్ఞాన శాస్త్రంకు సంబంధించి 486 ఎగ్జిబిట్లు రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రదర్శనకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనలను జడ్జి మెంట్ చేయడం కొరకు 32 మందితో 16 మంది కమిటీలను నియమించడం జరిగిందని ఇందులో జూనియర్, సీనియర్స్ నుండి రాష్ట్ర స్థాయికి ఉత్తమ ప్రదర్శలను ఎంపిక చేయడం జరుగుతుందని డిఈవో తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం శాస్త్రవేత్తలతో ఉపన్యాసాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొత్తం ప్రదర్శనలను ఏడు విభాగాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆహారం ఆరోగ్యం, రవాణా కమ్యూనికేషన్, నేచురల్ ఫార్మింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, మ్యాథమెటికల్ మోడలింగ్, వెస్ట్ మేనేజ్‌మెంట్, రిసోర్స్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇట్టి ప్రదర్శనను తిలకించేందుకు తొమ్మిదిన రఘునాథపాలెం, ఖమ్మం రూరల్, ఖమ్మం త్రీటౌన్ ఏరియాకు సంబంధించిన ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్, ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులకు, 10న ఖమ్మం అర్బన్, వన్ టౌన్, టూటౌన్ పరిధిలోని పాఠశాల విద్యార్థులకు అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఆరు నుంచి 10వ తరగతి విద్యార్థులు మాత్రమే ఈ ప్రదర్శనను తిలకించేందుకు అనుమతించబడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ ఎంఈవో శైలజలక్ష్మి, రూరల్ ఎంఈవో శ్రీనివాస్, రఘునాథపాలెం ఎంఈవో రాములు, కూసుమంచి ఎంఈవో వీరస్వామి, సైన్స్ ఆఫీసర్ జగదీష్, సిఎంవో రాజశేఖర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గరికపాటి రాఘవయ్య దశదినకర్మ





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** శ్రీసిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావు, వీఏ దెవలర్స్ అధినేత గరికపాటి ఆంజనేయప్రసాద్ తండ్రి గరికపాటి రాఘవయ్య ఇటీవల మృతి చెందారు. కాగా ఆదివారం ఖమ్మంరూరల్ మండలంలోని పోలేపల్లిపంచాయతీపరిధిలోని స్తంభాద్రిగనర్‌లో దశదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగేందర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి హాజరయ్యి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు, మది కిషోర్‌రెడ్డి, ఎంవీ.పాలెం మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు సంస్మరణ సభ దృశ్యాలు





# నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేతను కోల్పోయాం



**-కొత్త పిచ్చయ్య అందించిన సేవలు మరువలేనివి**
**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**
**-సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా కొత్త పిచ్చయ్య 3వ వర్ధంతి**

**ప్రజాపక్షం/పాల్వంచ:** నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడిని కోల్పోయామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. రైతు సంఘం మాజీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్త పిచ్చయ్య 3వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాండురంగపురం గ్రామంలో ఉన్న పిచ్చయ్య స్మారక స్థూపం వద్ద ఎర్రజెండాను ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ పాల్వంచ మండలంలో పార్టీ, ప్రజా సంఘాల విస్తరణకు ఎనలేని కృషి చేస్తూ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా అందించిన సేవలు మరువలేనివని ఆయన సేవలను స్మరించుకున్నారు. సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం అనునిత్యం శ్రమించే వాడని, పలు గ్రామాల ప్రజలను కమ్యూనిస్టు ఉద్యమాల వైపు మళ్లించి పార్టీ, ఏఐటియూసి విస్తరణలో ప్రముఖ పాత్ర పోషించాడని కొనియాడారు. ఆయన ఆశయాలను సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళుల ర్పించిన వారు అవుతామని, నాయకులు కార్యకర్తలు ఈ బాధ్యతలు స్వీకరించి ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. ఆయన ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై పోరాటాలు నిర్మించాలని తద్వారా పాల్వంచ ప్రాంతంలో సిపిఐని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, గుండాల నాగరాజు, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు ఇట్టి వెంకట్రావ్, శనగారపు శ్రీనివాస్‌రావు, నరహరి నాగేశ్వరరావు, ముత్యాల కిరణ్ కుమార్, మనేం వెంకన్న, జకరయ్య, లింగేశ్వర్, కొంగర అప్పారావు, ఇరుకుల పాటి సుధాకర్, నెల్లూరు సతీష్, సత్యనారాయణ, ఎర్రగడ్డ ప్రభాకర్, ఎస్‌కే లాల్ పాషా, పిచ్చయ్య కుమారుడు కొత్త సురేష్, సతీమణి సులోచన, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పొంగాకు జయరాం చేసిన ప్రకటన అవగాహన లేనిది..



**-అత్యధిక సభ్యత్వాలు నమెదు చేసిన నాయకుడు పోటు రంగారావు**

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** పినపాక నియోజకవర్గంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు పొంగాకు జయరాం పర్యటనలు మొదటి నుండి పినపాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో విభేదాలు సృష్టించడానికే ఆయన పర్యటనలు కొనసాగిస్తున్నాడని పినపాక నియోజకవర్గ నాయకులు వట్టం నారాయణ దొర అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్టీఆర్ విగ్రహ విష్కరణకు వచ్చి విభేదాలు సృష్టించి నాడు ఓ నలుగురిని తన అనుచరులను పెట్టుకుని పార్టీ నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా శుక్రవారం బూర్గంపాడు మండలంలోని సారపాకకు వచ్చి అవగాహన లేని ప్రకటన చేశారని మండిపడ్డారు. పినపాక నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే ప్రథమ స్థానంలో ఉందని, రాష్ట్రంలో నాయకులకు వ్యక్తిగత ఐడి ఇచ్చింది ఎవరు ఐడిపైన ఎన్ని సభ్యత్వాలు జరిగినాయి అనే సమాచారం రాష్ట్ర పార్టీ నాయకత్వానికి నిమిష నిమిషానికి తెలుస్తుందన్నారు. అందులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో అత్యధిక సభ్యత్వాలు నమెదు చేసిన నాయకుడిగా పినపాక నియోజకవర్గం నుండి పోటు రంగారావుకి దక్కిందన్నారు. రాష్ట్ర నాయకత్వం ప్రతి రోజు జరిగే టెలి కాన్ఫరెన్స్‌లో ఈ విషయ్యాని పదే పదే చెప్తుతున్న విషయం అందరికీ తెలుసు అయినా, జయారం ఇక్కడకు వచ్చి అవగాహన లేకుండా తన అనుచరురాలైన మాధవి లత అందరికంటే అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేసినట్లుగా ఆయన ప్రకటన చేయటం అవగాహన లేని తనంతో అర్థం లేని ప్రకటన చేసిశారని, వాస్తవంగా అత్యధిక సభ్యత్వం నమోదు చేసినందుకు ఇటీవల మహమూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు కొండపల్లి రామచంద్రరావు వచ్చి పోటు రంగారావుని అభినందించి వెళ్లిన విషయం అందరికీ తెలుసు అన్నారు. మాధవి లత అత్యధిక సభ్యత్వాలు చేసినట్లుగా చెప్పిన జయరాం మాటను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, జయరాం పర్యటనలు బలహీనంగా సభ్యత్వ నమోదు జరుగుతున్న నియోజకవర్గాలలో పర్యటించి వారిని ఉత్తేజపరిచి సభ్యత్వ నమోదును పెంచడానికి ప్రయత్నిస్తూ బాగుంటుందని హితవు పలికారు. కానీ అది వదిలి పెట్టి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో జరుగుతున్న పినపాకకు వచ్చి వర్గాలను సృష్టించడానికి ఆయన ప్రాధాన్యతను ఇవ్వటం మారుకోవాలని సూచించారు.

# సిఎం కప్ క్రీడలకు అక్కరకురాని క్రీడా ప్రాంగణాలు..?

**-చెరువుల్లో దర్శనమిస్తున్న క్రీడా ప్రాంగణాలు**
**-ప్రభుత్వ లక్ష్యాలను నీరుగారుస్తున్న అసమర్థ అధికారులు**
**-క్రీడా ప్రాంగణాలకు ఖర్చు చేసిన రూ.లక్షల ప్రజాధనం వృథా**






**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు స్థానిక యువకులు క్రీడల్లో రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుంది. మండల పరిధిలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న విద్యార్థులు విద్యార్థినీలు యువకులు క్రీడల్లో పాల్గొనేందుకు అన్ని సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయగా అవి కొన్ని గ్రామాల్లో ఆచరణ సాధ్యం కావట్లేదు గ్రామాలలో సరియైన క్రీడా మైదానాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు యువకులు క్రీడల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకునేందుకు గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఎన్‌ఆర్‌ఈజీఎస్ విధుల ద్వారా లక్షల రూపాయలు వెచ్చించి క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి విద్యార్థులు ఆట ఆడేందుకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ గ్రామపంచాయతీ నిధుల నుండి డబ్బులు ఖర్చు చేయాల్సి ఉండగా పనులు చేయకుండానే క్రీడా ప్రాంగణాల బోర్డులు పెట్టి గత ప్రభుత్వ పాలనలో ఉన్న సర్పంచులు, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శిలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో కుమ్మక్కై క్రీడా ప్రాంగణాలను భావితరాలకు ఉపయోగపడేటట్టు నిర్మించకుండా చెరువులలో గుట్టల మధ్య బోర్డులు తగిలించి నిధులు డ్రా చేసినట్లు రికార్డులు ఉన్నాయి. ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల యువకుల క్రీడ నైపుణ్యాన్ని గుర్తించి గ్రామ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులను యువకులను తీసుకెళ్లేందుకు ఇందిరమ్మ రాజ్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుంది. గత ప్రభుత్వంలో నిర్మించిన క్రీడా ప్రాంగణాలు క్రీడలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయాయి క్రీడా ప్రాంగణాలను నిర్మించకుండానే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులపై విచారణ జరిపించి దుర్వినియోగం చేసిన సొమ్మును రికవరీ చేసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని, స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# లంబాడీలను ఇబ్బంది పెడుతున్న ఫారెస్ట్ అధికారులు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** భాస్కర్ నగర్‌లో ఎస్టీ లంబాడీలను ఫారెస్ట్ అధికారులు నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు భీమ నాయక్ అన్నారు. ఆదివారం సారపాక మేజర్ గ్రామ పంచాయితీ భాస్కర్‌నగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం సంయుక్త సమావేశం భాస్కర్‌నగర్‌లో ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత 30 నుండి 40 సంవత్సరాల నుండి పోడు సాగు చేసుకుంటుంటే వారిని ఫారెస్టు వారు భయభ్రాంతులకు గురి చేస్తూ, వారిని బెదిరించి వారిపై అక్రమ కేసులు పెడుతూ, పట్టా భూముల్లో మొక్కలు నాటి నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వారికి పట్టాలు ఉన్న వారిని లంచాలు అడుగుతున్నారని ఆరోపించారు. వారి తరపున మేము ఎలాంటి పోరాటానిపైనా మేము లంబాడి హక్కుల తరపున సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు నందియా, ప్రవీణ్, రాంబాబు, సురేష్, జగన్, జీ వెంకన్న, లచ్చిరాం, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలంలో కారేపల్లి గ్రామంలో పాత మాల బజార్ చెందిన తుమ్మల రాజా దేవి, ఆనందరావుల కుమారుడు నాగేశ్వరరావు, స్టైలు వివాహం మర్రిగూడెం గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద జరగగా, ఈ వివాహ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో పర్యటించిన మదన్‌లాల్



**ప్రజాపక్షం/కారేపల్లి:** బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలను అన్ని వేళలా అండగా ఉంటానని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎంఎల్ఏ బానోత్ మదన్‌లాల్ అన్నారు. ఆదివారం సింగరేణి మండలంలో భాగ్యనగర్ తండా గ్రామం కారేపల్లి మండల మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్ కుమారుడు సందీప్, హిమ బిందు వివాహ వేడుకకు హాజరై నూతన వధువులను ఆశీర్వదించారు. అనంతరం అదే గ్రామంలో మాజీ వార్డు సభ్యులు బానోత్ హనుమని పరామర్శించారు.

# సోయం కృష్ణకు పరామర్శ



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండలంలోని సీతాయిగూడెంలో ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ సర్పంచ్ సోయం క్రిష్ణని జిల్లా కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుంజ వెంకట్, చిడిపి భానుకుమార్, కొప్పుల రాంబాబు, ఎండి జహీర్, మడకం శ్రీను, గాదెగోని జగదీశ్, బుగ్గరపు సత్యనారాయణ, లావుడ్య రాంబాబు, మాజీ వార్డు సభ్యులు, తావుర్య, వెలకం వెంకట్, గంగపురి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**-కళాశాలకు రూ. 10 వేలు వితరణగా అందజేసిన 1952 బ్యాచ్ విద్యార్థులు**




**ప్రజాపక్షం/సత్తుపల్లి :** పట్టణంలోని శ్రీ బండి శోభనాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1972 సంవత్సరములో విద్య నభ్యసించిన పూర్వ విద్యార్థులు 52 సంవత్సరముల తర్వాత ఆదివారం అపూర్వ కలయికతో ఒకరినొకరు పలకరించుకుని ఆత్మీయ సమ్మెళనాన్ని నిర్వహించుకున్నారు. మొత్తం 51 మంది విద్యార్థులకు గాను 18 మంది స్వర్గస్తులు కాగా వారికి స్నేహితులు ఘన నివాళ్ళులర్పించి మౌనం పాటించారు. ఈ అపూర్వ కలయికలో ప్రభాకర్‌రావు, చంద్రశేఖర్‌రావు, బాస్కర్ రెడ్డి, రఘుపతిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, దేవరాజు కేశవరావు,కుమారస్వామి, కిషోర్‌కుమార్ రెడ్డి, లక్ష్మ ణచార్యులు, మస్తాన్ అలి, సుధాకర్, సుబ్రమణ్యశాస్త్రి, సుబ్బారావు, పుల్లారెడ్డి, సుందరయ్య, సంజీవరావు, మాదిరాజు వెంకటేశ్వరరావు, అల్లూరి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, వీరభద్రం, యేసుపాదం, రామచంద్రుడు తదితరులున్నారు. వారి బ్యాచ్ గుర్తుగా కాలేజికి రూ.10 వేల విలువ గల ప్రింటర్ ను వితరణగా అందజేశారు.

# ఇ రేషన్ కార్డులు

- స్మార్ట్ కార్డులతో అంతా సేఫ్
- ఎడిట్ ఆప్షన్ మన చేతుల్లోనే ..
- ఏ షాపు నుండైనా రేషన్ పొందే ఛాన్స్



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఎటు చూసినా సాంకేతిక ఉరకలేస్తున్న వేళ ప్రభుత్వం రేషన్ కార్డులను కూడా ఇ రేషన్ పేరుతో డిజిటల్ చేయనుంది. డిజిటల్ ఇండియాలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అనుసంధానం చేసుకుంటూ ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో ఇరేషన్‌కు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే దేశంలోని చాలా రాష్ట్రాల్లో అమల్లోకి వచ్చిన ఈ కార్డు త్వరలో తెలంగాణ రాష్ట్రంలో కూడా  మొదలు కానుంది. అన్ని రకాల డేటా నేడు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో రేషన్‌ను కూడా డిజిటలైజేషన్ చేస్తున్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ(పిడిఎస్) కింద ఆహార ధాన్యాలు, ఇతర నిత్యవసర వస్తువులు సులభంగా పొందేందుకు ఇ  రేషన్ ఉపయోగపడనుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా బియ్యం, చెక్కర వంటివి అందిస్తున్నారు. రాబోయే రోజుల్లో బియ్యం, పప్పు, వంట నూనె, గోదుమలతో పాటు మొత్తం 8 రకాల నిత్యవసర సరుకులు అందించేందుకు రంగం సిద్ధమవుతోంది. ఈ ఇకార్డును ఆన్‌లైన్ లేదా మేరా రేషన్ 2.0 యాప్ ద్వారా సులువుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశ వ్యాప్తంగా ప్రజలు ఈ యాప్‌ను డౌన్‌లోడు చేసుకునేందుకు సేవలను మరింత వేగవంతం చేశారు. దీనిని 2.0 వెర్షన్ నుండి మరింత సాంకేతికత జోడించి అభివృద్ధి పరిచేందుకు సన్నాహాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి సేవల ద్వారా ఫిజకల్ రేషన్ కార్డు పోయినప్పటికీ ఇ వాలెట్‌లో భద్రంగా ఉండనుంది.

**ఎడిట్ ఆప్షన్ మన చేతుల్లోనే...**

ఇరేషన్ కార్డు ఎడిట్ ఆప్షన్ నేరుగా కార్డు హోల్డర్ చేతుల్లోనే ఉండనుంది. పేరు జోడించాలన్నా, తొలగించాలన్నా స్వయంగా చేసుకోవచ్చు. గతంలో మాదిరిగా దరఖాస్తు చేసుకుని ఏళ్లపాటు వేచి చూడాల్సిన అవసరం ఉండదు. ఒక సారి కార్డు జారీ అయిన తర్వాత దీనిపై మన పెత్తనం తప్ప ఎవ్వరి పెత్తనం ఉండదు. మరో ప్రక్క వ్యక్తిగత సమాచారాన్ని కూడా అప్‌లోడ్ చేసుకోవచ్చు. రేషన్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. పలానా రేషన్ షాపుకు స్టాక్ ఎంత వచ్చింది. ఎంత పోయింది. ఎంత మిగిలిందో కూడా తెలుసుకునే అవకాశం ఉంటుంది.

# ఛత్తీస్‌గఢ్ మహిళను హతమార్చిన మావోయిస్టులు

- ఇన్‌ఫార్మర్ అనే చంపామంటూ లేఖ విడుదల
- ఇన్‌ఫార్మర్ల పేరుతో ఐదుగురిని చంపిన మావోయిస్టులు

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో 40 మహిళను మావోయిస్టులు ఇన్ ఫార్మర్ అంటూ హత్య చేశారు. ఈ మేరకు మృత దేహం లభ్యం కావడంతో పోలీసులు ఆదివారం వెల్లడించారు. శుక్ర అనే మహిళను గొంతుకోసి చంపిన మావోయిస్టులు మృత దేహం వద్ద లేఖలను వదిలారు. ఘటనా స్థలం వద్ద మద్దేడు మావోయిస్టు ఏరియా కమిటీ పేరట ఈ లేఖ ఉంది. 2017 నుండి శుక్ర అనే మహిళ పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నట్లు మావోయిస్టులు ఆరోపిస్తూ పేర్కొన్నారు. మహిళను హతమార్చిన మావోయిస్టుల కోసం పోలీసు బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ ఘటనలో బీజాపూర్ సహా, ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ డివిజన్‌లో ఈ ఏడాది ఇప్పటి వరకు యుద్ధ వాతావరణమే కొనసాగుతోంది. ఇదిలా ఉండగా ఇదే ప్రాంతంలో 60 మంది మావోయిస్టుల వరకు మృతి చెందినట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 6వ  తేదిని బీజాపూర్‌లోని బాసగూడ ప్రాంతంలో మహిళా అంగన్‌వాడీ అసిస్టెంట్‌ను పోలీసులు ఇన్‌ఫార్మర్‌గా అనుమానిస్తూ హత్య చేయగా, డిసెంబర్ 4న బీజాపూర్ జిల్లాలో ఇద్దరు సర్పంచ్‌లను వేర్వేరు చోట్ల హత్యకు గురయ్యారు. ఇదిలాఉండగా డిసెంబర్ 1వ తేది తెల్లవారు ఝామున ములుగు జిల్లా వాజేడు మండలం పామోడు సమీపంలో ఇద్దరు గ్రామ కార్యదర్శులను మావోయిస్టులు ఇన్‌ఫార్మర్ల నెపంతో అతి కిరాతంగా హత్య చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల వివరాల సేకరణ

-మొదటి రోజే డుమ్మా కొట్టిన పంచాయతీ కార్యదర్శులు

-దరఖాస్తుదారుడికి ముందే సమాచారం ఇచ్చి వివరాలు చేపట్టాలి

-తహసీల్దార్ పివి రామకృష్ణ ఎంపీడీవో ఎస్‌కె. సిలార్ సాహెబ్



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు భాగంగా పేదవారికి సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికను పారదర్శకంగా నిర్వహించేందుకు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రులు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుడి వివరాలను సేకరించేందుకు మొబైల్ వ్యాప్ ను లాంఛనంగా ప్రారంభించింది. ప్రభుత్వ నిర్ణయం మేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ గ్రామాల్లో ప్రతి దరఖాస్తుల వివరాలు మొబైల్ వ్యాప్ లో పొందుపరచాలని స్థానిక మండల అధికారులకు సూచనలు ఇవ్వగా తిరుమలాయపాలెం మండలంలో తాహసిల్దార్ పి.వి రామకృష్ణ, ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్, ఎంపీఓ సూర్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. ఆదివారం మండల పరిధిలోని తేట్టెలపాడు, తిరుమలాయపాలెం, హస్నాబాద్, జల్లేపల్లి, పిండిప్రోలు, గోల్ తండాతోపాటు పలు గ్రామాల్లో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక వివరాలను మొబైల్ యాప్ లో పొందుపరిచారు. పలు గ్రామాలను సందర్శించిన తాసిల్దార్ పి.వి రామకృష్ణ ఎంపీడీవో సిలార్ సాహెబ్ పలు సూచనలు చేశారు. గ్రామాలలో లబ్ధిదారుల వివరాలు సేకరించే పంచాయతీ కార్యదర్శులు ముందుగానే గ్రామంలో నిర్దిష్ట సంఖ్యలో దరఖాస్తుదారులకు ముందే సమాచారం ఇచ్చి వివరాలు సేకరణకు కావల్సిన ఆధార్ కార్డు రేషన్ కార్డు మొదలగు ధ్రువ పత్రాలను దగ్గర పెట్టుకోమని లోపాలకు తావు లేకుండా పక్షపాతం చూపకుండా పకడ్బందీగా వివరాలు సేకరించాలని పంచాయతీ కార్యదర్శిల కి సూచనలు ఇచ్చారు.

**మొదటి రోజే దుమ్మా కొట్టిన పంచాయత్ కార్యదర్శులు**

జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాలు మండల అధికారుల సూచనలు పాటించని పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు ఎంపికలో తిరుమలయపాలెం మండలంలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్య ధోరణిలో  నిద్ర అవస్థలో ఉండి మొదటి రోజే విధులకు దుమ్మా కొట్టారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు దారుడు వివరాలు సేకరణలో డిసెంబర్ 7 నుండి 19 వరకు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలుగా ఇవ్వగా పంచాయతీ కార్యదర్శులు ఎంతో నిర్లక్ష్యంగా ఉన్నారని తెలుస్తుంది.

# వాకింగ్ వాకర్స్‌కు పోటీలు

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు క్రీడా మైదానంలో ఆదివారం వాకింగ్ వాకర్స్ కు పోటీలు నిర్వహించి ప్రతిభ కలిగిన వారికి బహుమతులను అందజేశారు. వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉదయం పూట పురుషులకి మహిళలకి వాకింగ్ పోటీలు నిర్వహించి మూడు టీమ్‌ల విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. మహిళా విజేతలుగా నిలిచిన వారిలో మొదటి బహుమతి ధనలక్ష్మి, రెండో బహుమతి గంపల పద్మ, మూడో బహుమతి కొడిశాను శ్రీవాణి, 50 సంవత్సరాలు లోపు పురుషుల వాకింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిలో మొదటి బహుమతి వరకా రామారావు, రెండవ బహుమతి భానోత్ శ్రీను, మూడో బహుమతి ఉబ్బన నాగేశ్వరరావు గెలుపొందారు. 50 సంవత్సరాలు పైబడిన వారిలో మొదటి బహుమతి కాటినేని శ్రీనివాస్, రెండో బహుమతి గంపల శ్రీను, మూడో బహుమతి ఇమ్మడి చిన్న వీరభద్రం మరియు పప్పుల రత్నాకర్ సంయుక్తంగా గెలుపొందారు. అదేవిధంగా పంచదార పరిశ్రమ సివిల్ ఇంజనీర్ కొడవలి రఘునాథ్ బాబు పలు సలహాలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు వీర రాఘవులు సలహాలు సూచనలు చేసిన రఘునాథ్ బాబులతోపాటు క్రీడా మైదానమును అభివృద్ధికి, నిర్వహణకు వాకర్స్ కమిటీ వేశారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఈ శ్రీధర్



**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్:** పాల్వంచ మండలంలోని కేశవాపురంజగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము(పెద్దమ్మగుడి) నందు ఆదివారం తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఈ శ్రీధర్ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవస్థాన సాంప్రదాయ ప్రకారం వేదపండితులు, అర్చకులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ రజనీకుమారి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వీరికి పూజల అనంతరం వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంను అందించారు. దేవాలయ ఆవరణలో నిర్మాణంలో కల శ్రీ శివాలయం, అన్నదాన సత్రం, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలి



**ప్రజాపక్షం/పాల్వంచ:** తెలంగాణలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభ్యర్థులను గెలిపించి, తమ సత్తా చాటాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలో కొత్వాల స్వగృహంలో యూత్ కాంగ్రెస్‌కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కొంత మంది కమిటీ సభ్యులు ఆయనను కలవగా, ఆయన వారిని శాలువా బొకేలతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల కృషి వలనే గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో విజయదుందుభి మోగించి అధికారంలోకి వచ్చిందన్నారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను వివరించి, ప్రజలను పార్టీ వైపు మళ్లించాలని వారిని కోరారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైనా వీరమల్లు గణేష్, మెలిగ మహేష్, బండి నాగరాజులను సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్‌డిఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు బాశెట్టి సోమయ్య, నూనావత్ సుమన్ నాయక్‌చ అజ్మీరా హుస్సేన్, ఇమ్రాన్, వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, సూర్య కిరణ్ పాల్గొన్నారు.

# మట్టి ఇసుకతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణం

-ప్రజలకు తీవ్ర నష్టం

-పట్టించుకోని పంచాయతీరాజ్ అధికారులు





**ప్రజాపక్షం/కూసుమంచి :** తెలంగాణ ప్రభు త్వం గ్రామాల్లో ఎంతో కాలంగా ఆ పరిష్కృతంగా ఉన్న వీధులను బాగు చేయాలని అందులో సీసీ రోడ్డు నిర్మించి ప్రజలకు నాణ్యమైన రోడ్లు ఇవ్వాలని లక్ష్యంతో పనిచేస్తున్న క్రమంలో గుత్తేదారులకు మాత్రం అవి ఏమీ పట్టనట్లుగా  వ్యవహరిస్తున్నట్టుగా ఉన్నారు.  ప్రభుత్వ అధికారులు కూడా సిసి రోడ్ల వద్దకు వచ్చి ఏ రెక్కల ప్రకారం సిమెంటు ఇసుక కంకర కలుస్తుంది అని చూడకుండా కొంతమంది ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పి వారి నమ్మకంతోనే వేరేచోట్ల ఉంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శ తీవ్రంగా వినిపిస్తోంది.  మండలంలోని కూసుమంచి ఎస్సీ కాలనీలో ఇంకా జుజ్జలరావ్ పేట గ్రామం ఎస్సీ కాలనీలలో చేపట్టనున్న సిసి రోడ్ల పనులకు మట్టి ఇసుకతో సిసి రోడ్లు నిర్మించడానికి సిద్ధమవుతున్నారు. ఈ మట్టి ఇసుక నాణ్యతలేని ఇసుకతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లయితే నాణ్యత ప్రమాణాలకు తిలోధకాలు ఇచ్చి ప్రజలకు తీవ్ర నష్టం చేసినట్లు అవుతుందని జనం అనుకుంటున్నారు. కూసుమంచి లోని నేలకొండపల్లి రోడ్డులో డంపు చేసిన మట్టి ఇసుక ను చూసినట్లయితే సీసీ రోడ్ల నిర్మాణం కు ఎవరైనా అటువంటి ఇసుక ను వాడరు అనక మానరు అది ఇసుక కాదు అందులో మట్టి సైతం మరింత ఎక్కువ శాతం లోనే ఉందని అనిపించక మానదు జుజ్జాలరావు పేట ఎస్సీ కాలనీ మారెమ్మ గుడి సమీపంలో బజార్లలో పోసిన ఇసుక దానిని ఎవరు ఇసుకనరు మొత్తం మట్టి దిబ్బ రాళ్లు అంటే ఎస్సీ కాలనీలో నిర్మించే సిసి రోడ్లకు గుత్తేదారు  నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చి సిసి రోడ్డు పనులు చేపట్టనున్నారు.  ఇప్పటికైనా సంబంధిత రోడ్డు అధికారులు జోక్యం చేసుకొని కూసుమంచి ఎస్సీ కాలనీలో నిర్మించే సిసి రోడ్డు పనులకు నాణ్యమైన ఇసుకను వాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**పిఆర్‌డి ఈ వివరణ...**

మట్టి ఇసుకనే సిసి రోడ్లకు వాడతారా అని ప్రజాపక్షం వివరణ కోరగా స్పందించిన డి ఈ మాట్లాడుతూ, కూసుమంచి, జుజ్జలరా పేట గ్రామాలలో మట్టితో ఉన్న ఇసుకను వాడకుండా దానిని మార్చేస్తామని మంచి ఇసుకతో మాత్రమే సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని వివరణ ఇచ్చారు.